www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -123 సోమవారం 17 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మాది సామాజిక న్యాయం

● వాళ్లు రక్తపిశాచులు...సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు ● కేసీఆర్‌ను సైతం తీసుకురావాలని కేటీఆర్, హరీశ్‌లకు విజ్ఞప్తి ● ఆయన విలువైన సూచనలిస్తే రాష్ట్రానికి ఉపయోగం ● నా లెక్కలన్నీ పక్కా చెబుతాను..ఎవరి పాలనేంటో అక్కడే తేల్చుకుందాం ● పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డి..ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రారంభోత్సవం



**వరంగల్,(ప్రజావినికిడి):** 'మాజీ సీఎం కేసీఆర్‌ది కుటుంబ న్యాయం.. తమది, తమ పార్టీది సామాజిక న్యాయం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో వాళ్ల కుటుంబ సభ్యులకు పదవులిస్తే.. తాము మాత్రం సామాజిక సూత్రాన్ని పాటించామని తెలిపారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ్లులు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి ములుగు, పరకాల నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సాయంత్రం పరకాలలో జరిగిన బహిరంగ సభలో మిగతా2లో...



## ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

● సతీసమేతంగా హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు..

● ఆనందంతో ఏడ్చేసిన బండ్ల గణేశ్

**హైదరాబాద్,(ప్రజావినికిడి)::** ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ మిగతా2లో...




## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు

**అమరావతి : (ప్రజావినికిడి)::** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగనున్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి

మిగతా2లో...

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

- పుతిన్‌కు ఉత్తర కొరియా అధినేత కిమ్ సందేశం



**ప్యాంగ్యాంగ్ (ప్రజావినికిడి):** రష్యాతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లంగిపోయిన కారణంగా వలస పాలన నుంచి ఉత్తర కొరియా స్వాతంత్ర్యం పొందిన సంగతి తెలిసిందే. జపాన్ లంగుబాటుకు గుర్తుగా జరిగిన 81వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కిమ్‌కు అభినందనలు తెలుపుతూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ఓ సందేశం పంపారు.దీనికి కిమ్ సమాధానం ఇస్తూ సోవియట్ సైనికులు జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు స్నేహబంధం ఏర్పడిందని, అది మరింత

మిగతా2లో...



## 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్,(ప్రజావినికిడి):** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా2లో...



## ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి కితాబు

మహిళా సంఘాలతో సీఎం ముచ్చట.. వాటర్ ప్లాంట్ ప్రారంభం

పోరాటాల ఫలితమే ములుగు జిల్లా : మంత్రి దనసరి సీతక్క

మేడారంలో ముఖ్యమంత్రి ముమ్మర పర్యటన

**ములుగు,(ప్రజావినికిడి):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గిరిజన పూజారులు మిగతా2లో...

## నేడు సర్ ముసాయిదా విడుదల

- సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల



**హైదరాబాద్,(ప్రజావినికిడి)::** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా సోమవారం ముసాయిదా ఓటర్ జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుకు గాను 2,64,87,214 మంది మిగతా2లో...

## రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? బండి



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** భారత్ లో మంచి కాలేజీలే లేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని రాష్ట్రంలో మంచి స్కూళ్లు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు? అని ప్రశ్నించారు. కెటిఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల పాటు సరిపడా టీచర్లను నియమించలేదు? అని పదేళ్ల పాటు యూనివర్సిటీల్లో ఖాళీలను ఎందుకు భర్తీ చేయలేదు? అని బండి ప్రశ్నించారు. స్కూళ్లు బాగాలేవని కొన్నాళ్ల క్రితం మాజీ సిఎం కెసిఆర్ మనవడు చెప్పాడని, కాలేజీలు బాగా లేదని ఇప్పుడు కెసిఆర్ మనవరాలు చెప్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** దేశవ్యాప్త కులగణనపై కేంద్రం మోసం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తాము ఇది చేశామని చెప్పుకోవడానికి బిఆర్ఎస్ పార్టీకి ఏమీ లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జనగననపై కేంద్రం విడుదల చేసిన ప్రశ్నావళిలో బిసిల ప్రస్తావన లేదని, జనగణన పత్రంలో 40 ప్రశ్నలలో ఎస్సీ, ఎస్టీల ప్రస్తావన మాత్రమే ఉందని పొన్నం తెలియజేశారు. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసి ఒబిసిలకు న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ అప్పుడు ప్రకటన చేశారని, లెక్కల సేకరణకు వచ్చేసరికి విస్మరించారని పొన్నం విమర్శించారు. జనగణనపై కేంద్రం ఇచ్చిన సర్క్యులర్ ను సవరించాలని, దేశంలో

మిగతా2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మాది సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం మాట్లాడుతూ శాసనసభకు రాకుండా కేసీఆర్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడికి మంత్రి పదవులు ఇచ్చుకున్నాడని గుర్తు చేశారు. కానీ.! తాను మాత్రం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలైన సీతక్క, కొండా సురేఖలను మంత్రిపదవుల్లో కూర్చోబెట్టామని తెలిపారు. కేసీఆర్ ఎర్రబెల్లికి మినిస్టర్ పదవి ఇస్తే.. తాను దళితుడైన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ని మంత్రిని చేశానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కల్వకుంట్ల కవితను ఎంపీ చేస్తే తాను మాత్రం ఎస్సీ ఆడబిడ్డ అయిన కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపానని వివరించారు. యశస్విని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపానని తెలిపారు. కేసీఆర్ తన సడ్డకుని కొడుకు సంతోష్‌రావును ఎంపీ చేస్తే తాము మిత్ర ధర్మం పాటించి వేం నరేందర్‌రెడ్డిని రాజ్యసభకు పంపామని తెలిపారు. ఉద్యమకారుడైన కోదండరామ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందన్నారు. కేసీఆర్ మాత్రం తన కొడుక్కి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌కు తాము బీసీ బిడ్డ అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చి గౌరవించామని అన్నారు. ఈ రకంగా కేసీఆర్ హయాంలో ఆయన కుటుంబానికే న్యాయం జరిగితే తమ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని సీఎం వివరించారు. **సెప్టెంబర్‌లో అసెంబ్లీ సమావేశాలు..** అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్, హరీశ్‌రావు పదే పదే అడుగుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై సెప్టెంబర్ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందా మని బీఆర్ఎస్ పార్టీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. నా లెక్కలన్నీ పక్కా చెబుతానని, సుమారు ఈ మూడేండ్ల పాలనలో మేం చేసిన అభివృద్ధిని, మీరు చేయలేని పనులను పూర్తిస్థాయిలో చర్చిద్దా మన్నారు. ఈ సమావేశాలకు కేటీఆర్, హరీశ్‌రావులే కాకుండా కేసీఆర్ ను సైతం తీసుకురావాలని కోరారు. ఆయన సలహాలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని అన్నారు. కేసీఆర్ నాకు రాష్ట్రాన్ని అప్పగించిన సమయంలో 8లక్షల11వేల కోట్ల అప్పులను అప్పగించారని అన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రంపై రూ.6500కోట్ల అప్పుల భారమే ఉండేదని, కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 8లక్షల11వేల కోట్లకు అప్పులు పెరిగాయన్నారు. లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని కేసీఆర్ రైతులను మోసం చేశారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 25లక్షల మంది రైతులకు 2లక్షల రుణమాఫీలో భాగంగా 25వేలా 617కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేశామన్నారు. రూ.36వేల కోట్ల నిధులను రైతుభరోసాకు ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.30వేల కోట్లను రైతుల ప్రయోజనార్ధం ఖర్చు పెడుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదువులు ఇచ్చామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. **కేసీఆర్ ధృతరాష్ట్రుడా ?** కేసీఆర్ బిడ్డ కవితకు ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని కర్కోటకుడైన అన్న కేటీఆర్ కవితను మెడలు పట్టి బయటకు నెట్టారని, దీన్ని సరిదిద్దాల్సిన కన్నతండ్రి కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రేక్షకపాత్ర వహించారని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీరెలను ఎన్నడన్న కట్టుకున్నారా..చేండ్లలో అడవి పందులను బయపెట్టడానికి ఆ చీరెలను కట్టారని, కానీ మేము ఇచ్చిన పాలపిట్ట చీరెలు కట్టుకుని వచ్చిన మహిళలకు అన్నగా నేను ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు.**నిరుద్యోగులు రెచ్చిపోవ్వొదు** నిరుద్యోగులు రెచ్చగొడితే రెచ్చిపోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పటి వరకు 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ కూడా వేశామన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గరిష్ట వయోపరిమితిని కూడా పెంచామని, ఈ విషయాన్ని నిరుద్యోగులు గ్రహించాలని కోరారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియమాకాలు చేయలేదన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది యువకులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారకులయ్యారని అన్నారు. రెచ్చగొట్టాలి...మంది పిల్లలను చంపగొట్టాలనే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఇటీవల బీఆర్ఎస్ నేతలు రక్తదాన శిబిరం నిర్వహించారని, ఇందులో కేసీఆర్ గానీ, అతని కుటుంబ సభ్యులు ఎవరూ రక్తదానం చేయలేదన్నారు. కార్యకర్తలు మాత్రం రక్తదానం చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రక్త పిశాచాలుగా మారారని, హరీశ్‌రావు, కేటీఆర్,ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్‌రావు, సంతోష్‌రావులు ఎందుకు రక్తదానం చేయలేదని ప్రశ్నించారు. కాకలు తీరిన నాయకుడని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్‌రావును చిన్న అమ్మాయి యశస్విని 50వేల మెజార్టీతో ఓడించి బండకేసి కొట్టిందన్నారు. ఇది నా విజయమో.. యశస్విని విజయమో కాదని, ఇది ప్రజల విజయమని అన్నారు. రైతు, మహిళల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నామని, నిండు మనస్సుతో 2029లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. **హైదరాబాద్ తర్వాత వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం కృషి : మంత్రి పొంగులేటి** మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రూ.300కోట్లకు పైగా ఖర్చు పెట్టి మామునూరులో భూసేకరణ చేసి ఆ భూమిని ఎయిర్‌ఫోర్ట్ అథార్టీ ఆఫ్ ఇండియాకు అందించినట్లు తెలిపారు. రానున్న రెండేండ్లలో ఎయిర్‌ఫోర్ట్ నిర్మాణం పూర్తి చేసి విమానాలు తిరిగేలా చేస్తామన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు.

# ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ సీఎంకు ఘన స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ గద్దెలను దర్శించుకున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించి మొక్కులో భాగంగా నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన 24 మంది వితంతువులు, ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,016 చొప్పున చేయూత సామాజిక భద్రత పింఛన్ చెక్కులను సీఎం స్వయంగా అందజేశారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ములుగు వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రూ.16,007 కోట్లతో చేపట్టనున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పైలాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 2,145 రహదారులు (మొత్తం 7,448 కి.మీ) అభివృద్ధి చెందనున్నాయి. ములుగు జిల్లా కలెక్టరేట్ సముదాయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క -సారలమ్మ దేవాలయాన్ని రామప్ప, వేయి స్తంభాల గుడి తరహాలో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లూరు నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి త్వరలో ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. జంపన్న వాగుపై చెక్‌డ్యామ్‌లు, స్నాన ఘట్టాల నిర్మాణం చేపట్టి సమగ్ర అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పించేందుకు జర్మన్, జపనీస్, కొరియన్ వంటి విదేశీ భాషల్లో ఉచిత శిక్షణ అందించడంతో పాటు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **తెలంగాణ ఆడబిడ్డ అంటూ సీఎం కితాబు** ములుగు కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించారు. "తెలంగాణ ఆడబిడ్డ" అయిన సీతక్క ములుగు అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారంటూ ఆమె పనితీరును సీఎం ప్రత్యేకంగా కొనియాడారు. **ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి గత పాలకులపై మంత్రి సీతక్క విమర్శలు** గత పాలకులు ఎన్నికల సమయంలో కేవలం శంకుస్థాపనలు చేసి, ఆ తర్వాత నిధులు కేటాయించకుండా పనులను నిలిపివేశారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిలిచిపోయిన పనులను మళ్లీ ముందుకు తీసుకువెళు_న్నామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దని మంత్రి సీతక్క కోరారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి, స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి చేసిన పోరాటాల ఫలితంగానే ములుగు జిల్లా ఏర్పాటయిందని సీతక్క గుర్తుచేశారు. నేడు అదే జిల్లాను వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారన్నారు.

# లెబనాన్‌పై ఇజ్రాయిల్ భీకర దాడులు

**వైమానిక దాడుల్లో 11 మంది మృతి**

**హిజ్బుల్లా దాడులకు ప్రతీకారంగా దాడులు**

**లెబనాన్‌కు అండగా ఉంటామన్న ఇరాన్**



**నబాటిహ్ (ప్రజావినికిడి):**

లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని వివిధ ప్రాంతాలపై భీకర వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. హిజ్బుల్లా జరిపిన దాడుల్లో తమ దేశానికి చెందిన ముగ్గురు సైనికులు గాయపడినట్టు ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించిన లెబనాన్‌లోని నబాటిహ్ జిల్లాలో గల అన్సార్, డెయిర్ ఎజ్-జహ్రానీ ప్రాంతాలను ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకుని శనివారం తెల్లవారుజామున విరుచుకు పడ్డాయి. అన్సార్‌లో ఒక నివాస గృహంపై జరిపిన క్షిపణి దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అలాగే డెయిర్ ఎజ్-జహ్రానీలో జరిగిన మరో వైమానిక దాడిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా రాసుకొచ్చింది. లెబనాన్‌పై దాడులతో పాటు పౌరులు మృతి చెందిన విషయాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్రువీకరించింది. అయితే, హిజ్బుల్లానే ఉద్దేశపూర్వకంగా ఆ సైనిక శిబిరాల్లో పౌరులను ఉంచిందని ఐడీఎఫ్ ఆరోపించింది. మృతి చెందిన మహిళలు, పిల్లలు ఒక సీనియర్ హిజ్బుల్లా కమాండర్ కుటుంబ సభ్యులని ఇజ్రాయిల్ మీడియా పేర్కొంది.

# ఘనంగా జనని-సూర్యతేజ వివాహం..

(మొదటి పేజీ తరువాయి)




సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు.వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుం బానికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబా బు- నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)

రానుండగా వైసీపీ పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్సీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

# రష్యాతో బలపడుతున్న సంబంధాలు

(మొదటి పేజీ తరువాయి)

బలపడి అన్ని రంగాలలో సహకారం కొనసాగుతోందని తెలిపారు. న్యాయం కోసం సాగించిన ఉమ్మడి పోరాట చరిత్రను, స్నేహబంధం యొక్క విలువైన సంప్రదాయాలను ముందుకు తీసుకుపోయిన ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తుపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విమోచన వార్షికోత్సవం సందర్భంగా సద్భావనా పర్యటన కోసం రష్యా నౌక 'పల్లాడా' ఉత్తర కొరియాలోని వాన్సాన్ ఓడరేవుకు చేరుకుంది. ఉత్తర కొరియా ప్రాంతీయ అధికారులు, రష్యా రాయబార కార్యాలయ సిబ్బంది ఆ నౌకకు స్వాగతం పలికారు. ఇదిలావుండగా శాంతియుత సహజీవనం కోసం ఉత్తర కొరియాతో చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ అభిప్రాయపడ్డారు.ఘర్షణల నివారణకు ఉభయ కొరియాల మధ్య రక్షణ చర్యలు అవసరమని సియోల్ విమోచనా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన అన్నారు. అయితే లీ అభిప్రాయంతో ఉత్తర కొరియా ఏకీభవించలేదు. అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు తనను రెచ్చగొట్టేందుకు ఉద్దేశించినవేనని విమర్శించింది.

# 'కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్' రద్దుపై నేడు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదనీ, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల ఆత్మగౌరవమని పేర్కొన్నారు. 2014 అక్టోబర్ 2న ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి బీఆర్ఎస్ హయాంలో 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందన్నారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ పథకాన్ని ఆపలేదని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. నాలుగుసార్లు గడువిచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఆందోళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు సర్ ముసాయిదా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి నిర్దేశిత గడువు ఆగస్టు 10 వరకు ఎన్నికల సంఘానికి అందజేశారు. అందులో 2002 సర్‌తో మ్యాపింగ్ కాని 89.88 లక్షల మంది, పేరు, ఇంటి పేరు, ఇతర తేడాలతో పాటు సరైన పత్రాలు అందజేయని దాదాపు 50 లక్షల మంది ఓటర్లు కూడా ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు ఎన్యూమరేషన్ల పంపిణీ, వాటి స్వీకరణ అనంతరం మొత్తం 73,39,234 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అందులో మరణించిన వారు 9,22,230, శాశ్వతంగా వలస వెళ్లిన వారు 45,18,961, ఆచూకీ లభించని ఓటర్లు 11,25,546, ఇప్పటికే ఎన్‌రోల్ అయిన ఓటర్లు 6,70,203, ఇతరులు 1,02,294 మంది ఉన్నారు. నేటి నుంచి సెప్టెంబర్ 16 వరకు నెల రోజుల పాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 15 వరకు ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, 19న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది.

## తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేపట్టింది: పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

బిసిల జనాభా ఎంత ఉందో తెలుసుకునే ప్రశ్నను ఉంచాలని సూచించారు. దేశంలో ఎవరి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే న్యాయం జరుగుతుందని, బిసి అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించకపోవడం బాధాకరం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఏపీలో ఘోర ప్రమాదం..

**- కాలువలోకి దూసుకెళ్లిన కారు, ముగ్గురు మృతి, మరో ఇద్దరు గల్లంతు**

**అమరావతి (ప్రజావినికిడి)::** ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం ఐతంపూడిలాకుల వద్ద విషాదం చోటు చేసుకుంది.ఓగిడి నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని పెరవలిలో పెళ్లికి వెళ్లి వస్తుండగా నరసాపురం ప్రమాదవశాత్తు కారు కాల్వలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతయ్యారు.వీరిలో లక్ష్మీభాను (18), నాగిరెడ్డి (18), వీరమల్లుకలసాయి (19) మృతదేహాలు లభ్యం కాగా మరో ఇద్దరు రాజారాం ( 17 ) , సాయిసూర్య(19) గల్లంతయ్యారు. వీరి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ఈ ప్రమాదం నుంచి ఒక యువకుడు సురక్షితంగా బయటపడ్డాడు. ఘటనపై ఏపీ మంత్రులు కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గల్లంతైన ఇద్దరి కోసం గాలింపు ముమ్మరం చేయాలని జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.**మరో ఘటనలో ఇద్దరు ..** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంద్ర కాలువలో ఈతకు దిగి మరో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి చెందారు. మృతులు భీమవరం, పార్వతీపురం మండల వాసులుగా పోలీసులు గుర్తించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**పట్టణానికి చెందిన విజయలక్ష్మి దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ నూతన గృహంలో గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలను అందిస్తోందన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబం కల, అలాంటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ గృహాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నూతన గృహంలో విజయలక్ష్మి దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ గృహాలు పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని, సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారని తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొని విజయలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిజర్ల సర్పంచ్ ఆర్. బాబు నాయక్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన శుభాకాంక్షలు




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామ సర్పంచ్ రాత్లావత్ బాబు నాయక్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనకు శాలువా కప్పి ఘనంగా జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, రాత్లావత్ బాబు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని కోరుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బాబు నాయక్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జితేందర్ రెడ్డి,దంగు శ్రీనివాస్ యాదవ్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, జాంగారి రవి, జాంగారి జంగయ్య,బుడ్డ నర్సింహులు, సర్పంచ్ గుబ్రు నాయక్,భాస్కర్ నాయక్,సాజిద్, నాని,సీతారాం, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొని బాబు నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహానికి ఆహ్వానం




**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ఈ నెల 27వ తేదీన జరగనున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు రాణి వెడ్స్ శివకుమార్ వివాహ వేడుకకు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. వివాహానికి సంబంధించిన ఆహ్వాన శుభలేఖలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,పార్టీ జాతీయ నాయకులు చల్లా వంశీచందు రెడ్డి, మధు యాష్కీ గౌడ్ తదితరులకు అందజేశారు. ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వారికి శుభలేఖలను అందించి సాదరంగా ఆహ్వానించారు.



## బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె జనని, సూర్యతేజ వివాహ వేడుక హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ,సినీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరై జనని, సూర్యతేజలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్‌తో పాటు కుటుంబ సభ్యులను కలిసి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు,సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, నాగచైతన్య, మంచు విష్ణు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## కోట్ల విజయభాస్కర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి జయంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.
కాంగ్రెస్ పార్టీకి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అందించిన సేవలు,ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, పేదలు,రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజాసేవను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వీర్లపల్లి శంకర్ అన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సంక్షేమం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల సింగిల్ విండో వైస్ చైర్మన్



బోనాల పండుగ సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ నందు బోనాలు ఎత్తిన చిన్నారులు

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి)**

## అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** బోనాల పండుగ నేపథ్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాల్లో ఉన్న అమ్మవార్లను దర్శించుకున్నారు

## టిడిపి జెండా ఎగరవేసి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు..



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం బేగం బజార్, గోషామహల్ డివిజన్లలో ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ రామ్ నారాయణ యాదవ్,కె.దినేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,
హైదరాబాద్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ నాగు నగేష్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శంకర్ బస్తీ,అంబేద్కర్ నగర్,చుడి బజార్ ప్రాంతాల్లో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ,
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గుడుంబా నిషేధాన్ని అమలు చేసి,గుడుంబా తయారీపై ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేలా హోంగార్డు ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పేదల సంక్షేమానికి ఎన్టీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.
బస్తీల్లో సుమారు 500 ఇళ్లకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత కూడా ఎన్టీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. నాటి సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి వల్లే హైదరాబాద్ కు "క్లీన్ అండ్ గ్రీన్" అవార్డు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని, పారిశుద్ధ్యం,పచ్చదనం,మౌలిక వసతుల అభివృద్ధికి చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్‌కు 'క్లీన్ అండ్ గ్రీన్' అవార్డు లభించిందని తెలిపారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,కులవృత్తులను ప్రోత్సహిస్తూ ఆయా వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి పేదలను ఏళ్ల తరబడి కాలయాపనకు గురిచేసిందని బక్కని నరసింహులు విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ జాబితాలో గోషామహల్ నియోజకవర్గానికి స్థానం లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గోషామహల్‌లో కూడా వేలాది మంది అర్హులైన పేదలు సొంత ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వారిని విస్మరించకుండా తక్షణమే అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**ఇందిరమ ఇండ్ల పథకంలో నియోజకవర్గని చేర్చాలి.బక్కని..**

గోషామహల్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాలో గోషామహల్‌ను చేర్చి ఇళ్లను మంజూరు చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఊర్మిళ దేవి,యు.ప్రేమ్,
ఆనంద్ సింగ్, ప్రేమ్ ప్రకాష్,సురేందర్ సింగ్, డా.శర్మ,బీ.వై.శ్రీకాంత్,జోగిందర్ సింగ్,సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బండ్ల గణేష్ ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి

## షాద్ నగర్ నుంచి పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జర్నలిస్ట్ కెపి, మోహన్ రెడ్డి, ఎల్.రమేష్, వేణుగోపాల్, టిజిఆర్ఎస్ఏ నేత వెంకట్ రెడ్డి,శివ తదితరులు**













**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి.బండ్ల గణేష్ కూతురు జనని వివాహం సూర్యతేజతో ఈరోజు హైదరాబాద్ జేఆర్సి కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా జరుగుతుంది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పెళ్లి అత్యంత వైభవంగా జరుగుతుండగా పెళ్లి దంపతులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు.
ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే ఇతర మంత్రులు, ప్రముఖ సినీ ధరలు చిరంజీవి నాగార్జున నాగచైతన్య మంచు విష్ణు ఇంకా మరెందరో సినీ తారలు కూడా ఈ వేడులలో పాల్గొని దంపతులని ఆశీర్వదించారు. ప్రొటీసర్ బండ్ల గణేష్ స్వగ్రామం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నుండి కూడా స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్థానిక సీనియర్ జర్నలిస్టులు ఎండి ఖాజాపాషా (కేపి),లట్టుపల్లి మోహన్ రెడ్డి, లక్కాకుల రమేష్ కుమార్, వేణుగోపాల్, శివకుమార్ తోపాటు టిజిఆర్ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధురపురం వెంకట్ రెడ్డి, శివకుమార్, జర్నలిస్ట్ కేపీ కుటుంబ సభ్యులు శ్యామల,సన్నీ, సోను,హరీశ, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు సునీత రెడ్డి తదితరులు హాజరయ్యారు.









# ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్న తహశీల్దార్ నాగయ్య

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమసేవలందించినందుకు గాను ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ప్రశంసా పత్రాలను అందించి అభినందనలు తెలియజేశారు. ఇందులో బాగంగా ఫరూఖ్ నగర్ తహశీల్దార్ విధులు నిర్వహిస్తున్న నాగయ్య ప్రజలకు అందిస్తున్న ఉత్తమరెవిన్యూ సేవలకు గాను రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తున్న అధికారులను కలెక్టర్ తో పాటుగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించండి



**వాజేడు,ఆగష్టు 17,(ప్రజావినికిడి):**
ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అన్ని మండలాల ఎంపిడిఓ కార్యాలయాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఇవ్వాలని తెలిపారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు సకాలంలో హాజరుకాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నందున,ప్రజలు తమ సమస్యలు, వినతులు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అందచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# పల్లె ఆట అంతర్జాతీయ బాట..

**రిపోర్టర్ శ్వేత యాదవ్..**

**విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం.. స్టేట్,మండల స్థాయిలో మంచి అవకాశాలు**








**షాద్ నగర్,(ప్రజావినికిడి):**విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారికి ప్రోత్సాహం అందించేందుకు ఎవరైనా విద్యార్థి ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలని శ్వేత యాదవ్ రిపోర్టర్ (బిపిఇడి విద్యార్థి)విశాల్ తెలంగాణ కబడ్డీ, కోచ్, సచిన్,తెలంగాణ లగోరి బాలికల కోచ్,పి.నవీన్ కుమార్,తెలంగాణ లగోరి సెక్రటరీ,వారు కోరుతున్నారు. విద్యార్థులకు సపోర్ట్ చేయాలనే ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశాలు కల్పిస్తూ,వారి ప్రతిభను మండల స్థాయి నుంచి స్టేట్ లెవల్ వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.విద్య,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందించి,వారికి మంచి వేదిక కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిపోర్టర్ శ్వేత యాదవ్ కోరారు.

# గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయండి

**జిపస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర..**



**వాజేడు,ఆగష్టు 17,(ప్రజావినికిడి):**
ఆదివారం నాడు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆగస్టు 17 నుండి ఏదిర గుట్టల శ్రీ సమ్మక్క సారక్క ప్రాంగణం నుండి భద్రాచలం ఐటీడీఏ వరకు గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలందరూ వర్షాకాల అసెంబ్లీ సమావేశంలో తీర్మానాలు చేయాలని లేదంటే తన జాతికే ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో బూర్జువ రాజకీయ పార్టీలే 1/7శీ చట్టంపై దాడులు చేస్తున్నారని అందుకే బూర్జువ రాజకీయ పార్టీలను ఏజెన్సీ ప్రాంతాల నుండి తరిమికొట్టాలని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు చట్టానికి విరుద్ధంగా భూములు అక్రమంగా కొనుగోలు చేయడం ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా అక్రమించుకోవడం ఇది చట్టానికి విరుద్ధమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుండి గిరిజనేతర్లను మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసి యువతకు ఆదివాసి చట్టాలపై జీవోలపై అవగాహన ఉంటుందని లేదంటే ఏజెన్సీ ప్రాంతం మొత్తం బూర్జువ రాజకీయ పార్టీల చేతిలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని అందుకే గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జిపస్పి డిమాండ్ చేస్తుందని,రాజకీయ పార్టీలను ఏజెన్సీ ప్రాంతం నుండి ఎప్పుడైతే బహిష్కరిస్తామో అప్పుడే ఆదివాసి చట్టాలు జీవోలు అమలు అవుతాయని ఆయన అన్నారు. ఆదివాసి యువతకు న్యాయ విద్య ఉంటేనే ఆ యువత రాజకీయ పార్టీలను ఎదురుకుంటారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలలో జీవో నెంబరు 3 నీ పునరుద్ధరించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 3 లేక ఆదివాసి యువత నిరుద్యోగులు గా ఉన్నారని అన్నారు జీవో నెంబర్ 3 రద్దు కావడానికి కారణం ఈ ప్రభుత్వాలేనని ఆయన మండిపడ్డారు. జీవో నెంబర్ 3 రద్దు చేయాలంటే ఏజెన్సీ ప్రాంతాలలో నిజ నిర్ధారణ చేసే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు నిజ నిర్ధారణ లేకుండానే జీవో నెంబర్ 3 ని రద్దు చేయడం ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు.జీవో నెంబర్ 3 ని తక్షణమే చట్టం చేసి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు రేపు జరగబోయే గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మీడియా ద్వారా ఆదివాసులకు పిలుపునిచ్చారు.

# ప్రజలకు అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్.. నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

**హైదరాబాద్(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగర వైద్య మౌలిక సదుపాయాల్లో మరో కీలక అధ్యాయానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఎర్రగడ్డలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డా.ఎంసీఆర్ టిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (సోమవారం) సాయంత్రం 4.30 గంటలకు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.
సుమారు 22.6 ఎకరాల సువిశాల ప్రాంగణంలో రూ.1,100 కోట్ల భారీ వ్యయంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించారు. వెయ్యి పడకల సామర్థ్యంతో, ఐదు బ్లాకులతో దీనిని అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ఆసుపత్రిలో ట్రయల్ రన్ నిర్వహించి, డే కేర్ విభాగాలను ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ క్రమంలో రోజుకు సుమారు 250 మంది రోగులకు వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రధాన ఆసుపత్రుల నుంచి బదిలీపై వచ్చిన వారితో పాటు కొత్తగా నియమితులైన దాదాపు 200 మంది వైద్య సిబ్బంది ఇక్కడ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మాజీ డీఎంఈ డా.ఎ.నరేంద్రకుమార్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా, మాజీ ఏడీఎంఈ డా.మహబూబ్ ఖాన్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌గా వ్యవహరించనున్నారు.
ఆసుపత్రి ప్రారంభోత్సవం నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం ఏర్పాట్లను సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతాపరమైన లోపాలు లేకుండా చూడాలని పోలీసు శాఖకు స్పష్టం చేశారు.



# తిన్నది వంటపట్టడం లేదా? రోజూ ఇలా చేయండి!

## ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు

## ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినాలి

## భోజనానికి, నిద్రకు మధ్య కనీసం రెండు గంటల విరామం అవసరం

## తిన్న వెంటనే కాసేపు నెమ్మదిగా నడవడం జీర్ణక్రియకు మేలు

## తగినంత నీరు తాగడం, మితంగా తినడం చాలా ముఖ్యం



మనం తీసుకునే ఆహారం శరీరానికి శక్తినివ్వాలి. కానీ, ఆధునిక జీవనశైలిలో చాలామందికి తిన్నది సరిగ్గా జీర్ణం కాక గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయి. మనం తినే పద్ధతిలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ఇబ్బందులను సులభంగా అధిగమించవచ్చు. తిన్న ఆహారం సక్రమంగా వంటపట్టి, శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం.

### 1. నెమ్మదిగా నమిలి తినడం

జీర్ణప్రక్రియ కడుపులో కాదు, నోట్లోనే మొదలవుతుంది. ఆహారాన్ని ఎంత బాగా నమిలితే, లాలాజలంలోని ఎంజైమ్‌లతో అంత బాగా కలిసి చిన్న ముక్కలుగా మారుతుంది. దీనివల్ల కడుపుపై భారం తగ్గి, జీర్ణక్రియ సులభమవుతుంది. చాలామంది హడావుడిగా, సరిగ్గా నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల పెద్ద ఆహార ముక్కలను అరిగించడానికి జీర్ణాశయం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఫలితంగా అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ప్రతి ముద్దను కనీసం 20 నుంచి 30 సార్లు నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ఇది త్వరగా కడుపు నిండిన భావన కలిగించి, అతిగా తినడాన్ని కూడా నియంత్రిస్తుంది.

### 2. సమయపాలన పాటించడం

మన శరీరానికి ఒక జీవ గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల, ఆ సమయానికి జీర్ణరసాలు సక్రమంగా విడుదలై జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. సమయం కాని సమయాల్లో తినడం, భోజనం మానేయడం జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ముఖ్యంగా, తిన్న వెంటనే నిద్రపోవడం లేదా వ్యాయామం చేయడం వంటివి అస్సలు మంచిది కాదు. భోజనం తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట వీలైనంత త్వరగా భోజనం చేయడం అత్యంత ముఖ్యమైన అలవాటు. దీనివల్ల జీర్ణవ్యవస్థకు రాత్రంతా దాదాపు 10 నుంచి 12 గంటల పాటు పూర్తి విశ్రాంతి లభిస్తుంది.

### 3. సరైన మోతాదులో ఆహారం, నీరు

శరీరానికి నీరు చాలా అవసరం. కానీ భోజనం చేసేటప్పుడు ఎక్కువగా నీరు తాగితే, జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే భోజనానికి అరగంట ముందు, తిన్న అరగంట తర్వాత నీళ్లు తాగడం ఉత్తమమైన పద్ధతి. అలాగే, కడుపు బిగిసేలా తినకుండా, కాస్త ఖాళీ ఉంచుకొని మితంగా తినాలి. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం జీర్ణాశయంపై తీవ్ర ఒత్తిడిని పెంచి, అజీర్ణానికి దారితీస్తుంది. ఈ మూడు సాధారణ అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఎలాంటి మందులు లేకుండానే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# పెళ్లికి ముందే ఆర్థిక ఒప్పందం.. రొనాల్డో-జార్జినా జంట నుంచి ఏం నేర్చుకోవాలి?

## పోర్చుగల్‌లో రహస్యంగా వివాహం చేసుకున్న రొనాల్డో, జార్జినా

## ఆస్తులపై 'సెపరేషన్ ఆఫ్ అసెట్స్' విధానంలో ప్రీనప్ ఒప్పందం

## భవిష్యత్తులో విడిపోతే జార్జినాకు ప్రతినెలా భరణం, ఆస్తి హక్కులు

## భారతీయ జంటలకు వివాహంలో ఆర్థిక ప్రణాళికపై రొనాల్డో ఒప్పందం ఒక పాఠం

## పెళ్లికి ముందే డబ్బు గురించి స్పష్టత ఉండాలని సూచిస్తున్న నిపుణులు



ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన ప్రేయసి జార్జినా రోడ్రిగ్జ్‌ను రహస్యంగా వివాహం చేసుకోవడం తెలిసిందే. పదేళ్ల సహజీవనం అనంతరం ఇటీవలే పోర్చుగల్‌లో అత్యంత సన్నిహితుల మధ్య వీరి వివాహం జరిగింది. ఈ జంటకు ఐదుగురు పిల్లలు. అయితే, ఈ పెళ్లి కన్నా ఎక్కువగా ఇప్పుడు వారి మధ్య కుదిరిన ఆర్థిక ఒప్పందం (ప్రీనప్షియల్ అగ్రిమెంట్) చర్చనీయాంశంగా మారింది. వివాహ బంధంలో ఆర్థిక స్పష్టత ఎంత అవసరమో ఈ ఒప్పందం తెలియజేస్తోంది. నివేదికల ప్రకారం, రొనాల్డో-జార్జినా "సెపరేషన్ ఆఫ్ అసెట్స్" అనే ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ప్రకారం, వివాహానికి ముందు గానీ, వివాహ సమయంలో గానీ ఎవరికి వారు సంపాదించుకున్న ఆస్తులు, సంపద పూర్తిగా వారికే చెందుతాయి. అయితే, ఇద్దరూ కలిసి సంపాదించిన ఆస్తులను మాత్రం పంచుకోవచ్చు. అంతేకాదు, భవిష్యత్తులో ఒకవేళ వారు విడిపోవాల్సి వస్తే, జార్జినాకు ప్రతినెలా కొంత భరణం అందేలా, అలాగే కొన్ని ఆస్తులపై హక్కులు లభించేలా ఈ ఒప్పందంలో నిబంధనలు పొందుపరిచారు. ఇది సంపదను కాపాడుకుంటూనే, భాగస్వామికి ఆర్థిక భద్రత కల్పించే ఒక సమతుల్య విధానం.

### భారతీయ జంటలకు పాఠాలు

సాధారణంగా పెళ్లికి ముందు ఇలాంటి ఆర్థిక ఒప్పందాలను ప్రేమ, నమ్మకానికి వ్యతిరేకంగా చూస్తుంటారు. కానీ, వాస్తవానికి ఇవి వివాహ బంధంలో ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన కీలక సాధనాలు. భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. పాశ్చాత్య దేశాల్లో ప్రీనప్ ఒప్పందాలకు చట్టబద్ధత ఉన్నప్పటికీ, భారత చట్టాలు వీటిని అధికారికంగా గుర్తించవు. అయినప్పటికీ, రొనాల్డో ఒప్పందం నుంచి భారతీయ జంటలు నేర్చుకోవాల్సిన ఆర్థిక పాఠాలు చాలా ఉన్నాయి. 1. డబ్బు గురించి ముందే మాట్లాడటం: ఆదాయం, అప్పులు, ఆస్తులు, ఆర్థిక అంచనాల గురించి పెళ్లికి ముందే దాపరికం లేకుండా మాట్లాడుకోవడం చాలా ముఖ్యం. 2. యాజమాన్యంపై స్పష్టత: ఆస్తుల యాజమాన్యంపై స్పష్టమైన రికార్డులు నిర్వహించాలి. ఉమ్మడి, వ్యక్తిగత ఖాతాలు, పెట్టుబడులపై పత్రాలు, నామినేషన్ల విషయంలో జాగ్రత్త వహించాలి. 3. దీర్ఘకాలిక భద్రత: కేవలం ఆస్తుల రక్షణే కాకుండా, బీమా, వీలునామా, అత్యవసర నిధులు, పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలి. 4. ఆర్థిక స్వాతంత్ర్యం: ఇద్దరూ సంపాదించే కుటుంబాల్లో, వ్యక్తిగత ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కొనసాగిస్తూనే ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి పనిచేయవచ్చు. వివాహం అనేది కేవలం భావోద్వేగాల కలయికే కాదు, అదొక ఆర్థిక భాగస్వామ్యం కూడా. రొనాల్డో సంపద చాలా పెద్దది కావచ్చు, కానీ వివాహ బంధంలో ఆర్థిక స్పష్టత, ముందస్తు ప్రణాళిక అనే సూత్రం అందరికీ వర్తిస్తుంది. ఇది ఇద్దరు భాగస్వాముల భవిష్యత్తుకు రక్షణ కవచంలా పనిచేస్తుంది.

# సేవింగ్స్ ఖాతాలో నగదు జమ: రూ.10 లక్షలు దాటితే ఏమవుతుంది? ఐటీ నిబంధనలు ఇవే!

## ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు దాటితే బ్యాంకుల నుంచి ఐటీ శాఖకు సమాచారం

## డిపాజిట్ చేసినంత మాత్రాన పన్ను పడదు, కానీ ఆధారం చూపాలి

## రూ.50,000 పైబడిన డిపాజిట్‌కు పాన్ కార్డు తప్పనిసరి

## ఒకరి నుంచి రోజుకు రూ.2 లక్షల నగదు స్వీకరించడంపై నిషేధం

సాధారణంగా చాలామంది తమ వద్ద ఉన్న నగదును బ్యాంకులోని పొదుపు ఖాతా (సేవింగ్స్ అకౌంట్)లో జమ చేస్తుంటారు. అయితే, ఒక ఆర్థిక సంవత్సరంలో ఎంత మొత్తం వరకు నగదు జమ చేయవచ్చనే దానిపై చాలామందికి స్పష్టత ఉండదు. ఈ నిబంధనలను విస్మరిస్తే ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి నగదు లావాదేవీల విషయంలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన వివరాలు ఇక్కడ ఉన్నాయి.

### రూ.10 లక్షల పరిమితి దాటితే ఏంటి పరిస్థితి?

ఒక వ్యక్తి తన సేవింగ్స్ ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలకు మించి నగదు జమ చేస్తే, ఆ సమాచారాన్ని సంబంధిత బ్యాంకు తప్పనిసరిగా ఆదాయ పన్ను శాఖకు నివేదిస్తుంది. ఈ మొత్తాన్ని ఒకేసారి డిపాజిట్ చేసినా లేదా పలు దఫాలుగా జమ చేసినా ఈ నిబంధన వర్తిస్తుంది.అయితే, రూ.10 లక్షల పరిమితి దాటినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కేవలం నగదు జమ చేసినందుకు పన్నులు లేదా జరిమానాలు విధించరు. కానీ, ఆదాయ పన్ను శాఖ అధికారులు ఆ డబ్బు మూలాన్ని  గురించి ప్రశ్నించే అవకాశం ఉంటుంది. మీరు మీ ఆదాయ పన్ను రిటర్నుల ఈ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. జీతం, వ్యాపార లాభాలు, ఆస్తుల అమ్మకం, అద్దె ఆదాయం వంటి చట్టబద్ధమైన మార్గాల ద్వారా వచ్చిన డబ్బు అయితే, నిబంధనల ప్రకారం పన్ను చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. దీనికి సంబంధించిన ఆధారాలు (శాలరీ స్లిప్స్, వ్యాపార పద్దులు, అగ్రిమెంట్లు) సిద్ధంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం.

### ఇతర కీలక నగదు లావాదేవీల నిబంధనలు

పాన్ కార్డు తప్పనిసరి: బ్యాంకులో ఒకేసారి రూ.50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయాలంటే పాన్ కార్డు వివరాలు ఇవ్వడం తప్పనిసరి. ఒకవేళ పాన్ కార్డు లేకపోతే, ఫారం 60 సమర్పించాల్సి ఉంటుంది.సెక్షన్ 269ST నిబంధన: ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 269ST ప్రకారం, ఏ వ్యక్తి అయినా ఒకే వ్యక్తి నుంచి ఒకే రోజులో రూ.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని నగదు రూపంలో స్వీకరించడం చట్టరీత్యా నేరం. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే, స్వీకరించిన మొత్తానికి సమానమైన జరిమానా విధించే అధికారం ఆదాయ పన్ను శాఖకు ఉంటుంది.

### ఈ నిబంధన క్రింది వాటికి వర్తించదు:

ప్రభుత్వం, బ్యాంకింగ్ కంపెనీలు, పోస్టాఫీసు లేదా కో-ఆపరేటివ్ బ్యాంకులు చేసే లావాదేవీలు.

### సెక్షన్ 269SS పరిధిలోకి వచ్చే లావాదేవీలు.

కాబట్టి రూ. 2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం లావాదేవీలు జరిపేటప్పుడు వంటి డిజిటల్ పద్ధతుల ద్వారా మాత్రమే చెల్లింపులు లేదా స్వీకరణలు జరపడం చట్టబద్ధంనల్లధనాన్ని అరికట్టడం, పన్ను ఎగవేతను నిరోధించడం, లెక్కల్లో చూపని నగదు చలామణిని తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. అందుకే, పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు చేసేటప్పుడు సరైన పత్రాలను భద్రపరుచుకోవడం, బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఎప్పటికప్పుడు సమీక్షించు కోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తపడవచ్చు.



# జాతీయ గీతాన్ని మార్చాలి: నటుడు ముఖేష్ ఖన్నా సంచలన వ్యాఖ్యలు

'జన గణ మన' స్థానంలో 'వందేమాతరం'ను జాతీయ గీతంగా ప్రకటించాలన్న నటుడు ఈ దిశగా మోదీ ప్రభుత్వం ఇప్పటికే పనిచేస్తోందని ముఖేష్ ఖన్నా వ్యాఖ్య 'జన గణ మన' బ్రిటీష్ రాణిని కీర్తిస్తూ రాసిన గీతమని ఆరోపణ గతంలోనూ పలు వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచిన నటుడు 90వ దశకంలో 'శక్తిమాన్' సీరియల్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. జాతీయ గీతం 'జన గణ మన'ను తొలగించి, దాని స్థానంలో 'వందేమాతరం'ను అధికారిక జాతీయ గీతంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. 'జన గణ మన' మన దేశ జాతీయ గీతం కాదని, అది బ్రిటీష్ రాణిని కీర్తిస్తూ రాసిన గీతమని ఆయన ఆరోపించారు.ఆదివారం ఒక వార్తా సంస్థతో ముఖేష్ ఖన్నా మాట్లాడుతూ, "వందేమాతరంను జాతీయ గీతంగా చేయాలని నేను మూడేళ్ల క్రితమే చెప్పాను. రవీంద్రనాథ్ ఠాగూర్ బ్రిటీష్ రాణి ఎలిజబెత్‌ను పొగుడుతూ 'జన గణ మన' రాశారు. దానిని మనం జాతీయ గీతంగా స్వీకరించాం. అందులో ప్రస్తావించిన భాగ్యవిధాత, పంజాబ్, సింధ్ వంటివి మనవి కావు. కానీ 'వందేమాతరం' పూర్తిగా మనది. లతా మంగేష్కర్ గారు ఆ గీతాన్ని ఎంతో అద్భుతంగా ఆలపించారు" అని పేర్కొన్నారు. తాను కూడా 'వందేమాతరం'పై ఏడు నిమిషాల నిడివి గల ఒక ఐకానిక్ గీతాన్ని రికార్డ్ చేశానని, అది ఆరు నెలల్లో విడుదల అవుతుందని తెలిపారు. అంతేకాకుండా, "వీలైనంత త్వరగా 'జన గణ మన'ను తొలగించి, 'వందేమాతరం'ను తీసుకురావాలి. ప్రధాని మోదీ గారు ఈ దిశగా ఇప్పటికే పని ప్రారంభించారు. ఇప్పుడు ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యక్రమంలో 'వందేమాతరం'ను తప్పనిసరి చేస్తున్నారు. గతంలో, స్టాండప్ కమెడియన్ సమయ్ రైనా తన 'శక్తిమాన్' పాత్రపై వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు, ముఖేష్ ఖన్నా సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా స్పందించారు. సమయ్ రైనాను "కుక్క తోక" అంటూ ఘాటుగా విమర్శించారు. అయితే, ఆశ్చర్యకరంగా ఆ తర్వాత కొద్ది రోజులకే వారిద్దరూ కలిసి ఒక వాణిజ్య ప్రకటనలో నటించడం గమనార్హం. తన అభిప్రాయాలను ముక్కుసూటిగా, ఎలాంటి సంకోచం లేకుండా వెల్లడించడంలో ముఖేష్ ఖన్నా ఎప్పుడూ ముందుంటారని సినీ వర్గాలు అంటుంటాయి.




# క్రికెట్‌లో స్పెయిన్ తుఫాన్..

## ఆస్ట్రేలియా 'ఆల్‌టైమ్ రికార్డు' బ్రేక్..!

యూరప్ ఖండానికి చెందిన స్పెయిన్ ఫుట్‌బాల్ ఆటలోనే కాదు క్రికెట్‌లోనూ దూసుకెళ్తోంది. ఈ మధ్యే ఆ దేశ సాకర్ జట్టు ఫిఫా వరల్డ్‌కప్‌ను ఒడిసిపట్టగా.. తాజాగా స్పెయిన్ పురుషుల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా 'ఆల్‌టైమ్ రికార్డు'ను బ్రేక్ చేసింది. అంతర్జాతీయ టీ20ల్లో అనామక జట్టుగా అడుగుపెట్టి.. వరసగా 21 విక్టరీలతో ఆసీస్‌ను రెండో స్థానానికి తోసేసింది యూరప్ జట్టు. అంతేకాదు 2028లో టీ20 వరల్డ్ కప్ బెర్తుకు గట్టి పోటీదారుగా మారింది స్పెయిన్.టెన్నిస్, ఫుట్‌బాల్ వంటి ఆటలకు పేరొందిన స్పెయిన్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. టీ20ల్లో నిలకడగా రాణిస్తున్న స్పెయిన్.. టీ20 వరల్డ్‌కప్ యూరప్ ఉప ప్రాంతీయ క్వాలిఫయర్ సీ మ్యాచ్‌లో ఆదివారం ఫిన్లాండ్‌పై 8 వికెట్లతో గెలుపొందింది. ఈ విజయంతో రెండేళ్ల తర్వాత రాబోయే పొట్టి ప్రపంచకప్‌లో ఆడే అవకాశానికి మరింత చేరువైంది.ప్రస్తుతం టీ20ల్లో 28వ ర్యాంకులో ఉన్న స్పెయిన్‌కు పొట్టి ఫార్మాట్‌లో ఇది వరసగా 21 విజయం. దాంతో, వరసగా 20 విజయాలతో రికార్డు నెలకొల్పిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి పడిపోయింది. 2023 నుంచి 2026 మధ్య 21 విజయాలతో స్పెయిన్ ఈ మైలురాయిని అందుకుంది. ఈ క్రమంలో జెర్సీ, క్రొయేషియా, చెక్ రిపబ్లిక్, గ్రీస్, ఫిన్లాండ్ వంటి జట్లను ఓడించింది యూరప్ టీమ్.




# ఫైనల్లో కంగుతిన్న సన్‌రైజర్స్..

## హండ్రెడ్ ట్రోఫీని ముద్దాడిన ట్రెంట్ రాకెట్స్..!

మహిళల హండ్రెడ్ లీగ్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. లార్డ్స్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్లో జయభేరి మోగించిన ట్రెంట్ రాకెట్స్ తమ కలను సాకారం చేసుకుంది. లీగ్ దశలో దుమ్మురేపిన సన్‌రైజర్స్ లీడ్స్‌ను టైటిల్ పోరులో 91 పరుగులకే కట్టడి చేసిన రాకెట్స్.. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన అష్లే గార్డ్‌నర్ సారథ్యంలోని రాకెట్స్ ది హండ్రెడ్ ట్రోఫీని ఎగరేసుకుపోయింది.ఇంగ్లండ్ గడ్డపై నిర్వహించిన మహిళల హండ్రెడ్ లీగ్ 2026 టైటిల్‌ను ట్రెంట్ రాకెట్స్ ఒడిసిపట్టింది. లార్డ్స్ మైదానంలో ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో సన్‌రైజర్స్ లీడ్స్‌పై భారీ విజయంతో ఛాంపియన్‌గా అవతరించింది రాకెట్స్. చిన్నపాటి లక్ష్యాన్ని 54 బంతుల్లోనే ఊఫ్‌మనిపించింది గార్డ్‌నర్ బృందం. 92 పరుగుల ఛేదనలో ఓపెనర్లు సోఫియా డంక్లే(41), బేత్ మూనీ(31 నాటౌట్)లు శుభారంభమిచ్చారు.సన్‌రైజర్స్ బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన ఈ ద్వయం బౌండరీతో స్కోర్‌బోర్డును ఉరికించింది. డంక్లే, నాట్ సీవర్ బ్రంట్(4)లు ఔటైనా.. కెప్టెన్ అష్లే గార్డ్‌నర్(9 నాటౌట్)తో కలిసి రాకెట్స్‌ను తొలిసారి హండ్రెడ్ లీగ్ విజేతగా నిలిపింది మూనీ. రెండో అత్యల్ప స్కోర్ లీగ్ దశలో సంచలన ఆటతో ఫైనల్ చేరిన సన్‌రైజర్స్ లీడ్స్ ఆఖరి మెట్టుపై తడబడింది. ఫామ్‌లో ఉన్న ఫొబే లిచ్‌ఫీల్డ్(10) సహా, మిడిలార్డర్ బ్యాటర్లు విఫలమవ్వడంతో అనూహ్యంగా 91 పరుగులకే ఆలౌటైంది. రాకెట్స్ బౌలర్లలో కిమ్ గార్త్(2-18), సమంతా బేట్స్(2-17), చార్లీ ఫిలిఫ్స్(2-12)లు రెండేసి వికెట్లతో రాణించగా.. సథర్‌లాండ్ 25 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఫలితంగా డానియల్ గిబ్సే సారథ్యంలోని ఆరెంజ్ ఆర్మీ ఈ లీగ్ ఫైనల్లో రెండో అత్యల్ప స్కోర్ నమోదు చేసింది.

# అర్ధ శతకంతో మెరిసిన జురెల్..

# టీమిండియా భారీ స్కోర్..!

గాలే టెస్టులో తొలి రోజే పటిష్ట స్థితిలో నిలిచిన భారత జట్టు రెండో రోజు తడబడింది. దేవ్‌దత్ పడిక్కల్(167) భారీశతకంతో మెరిసినా.. మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. వర్షం ప్రభావంతో శ్రీలంక బౌలర్లు పుంజుకోవడంతో స్కోర్ వేగం తగ్గింది. అయితే.. టీ సెషన్‌లో ధ్రువ్ జురెల్(51), మానవ్ సుతార్(24)లు విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో పేసర్ ప్రభాత్ జయసూర్య(4-109) వరసగా వికెట్లు తీయడంతో భారత్ ఆలౌట్ అంచున నిలిచింది.తొలి టెస్టులో భారీ స్కోర్ దిశగా సాగుతున్న భారత జట్టు రెండో రోజు దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది. వెంటవెంటనే ఇద్దరూ కీలక ప్లేయర్లు ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(51) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు.అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(13) విఫలమైనా.. జురెల్ ఆచితూచి ఆడాడు. లహిరు కుమార ఓవర్లో మానవ్ సుతార్(24) బౌండరీతో స్కోర్ నాలుగొందలు దాటింది. అర్ధ శతకం సాధించిన జురెల్‌ను ప్రభాత్ జయసూర్య కాసేపటికే సుతార్‌ను డగౌట్ చేర్చాడు. సిరాజ్ త్వరగా వెనుదిరిగినా కుల్దీప్ యాదవ్(12 నాటౌట్) పట్టుదలగా ఆడాడు. ప్రసిధ్ కృష్ణ(1 నాటౌట్) కూడా వికెట్ కాచుకోవడంతో రెండో రోజు ఆట ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి భారత్ 460 పరుగులు చేసింది.




# ద్విశతకం చేజార్చుకున్న పడిక్కల్..

# నాలుగొందలకు చేరువైన భారత్..!

గాలే టెస్టులో ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడిన దేవ్‌దత్ పడిక్కల్(167) ద్విశతకం చేజార్చుకున్నాడు. రెండో రోజు కూడా శ్రీలంక బౌలర్లను విసిగించిన ఈ లెఫ్ట్ హ్యాండర్‌ను ఎట్టకేలకు ప్రభాత్ జయసూర్య(2-92) వెనక్కి పంపాడు. టెస్టుల్లో తొలి శతకాన్నే డబుల్ సెంచరీగా మలచాలనుకున్న అతడు ఔటవ్వడంతో ఐదో వికెట్ కోల్పోయింది టీమిండియా. ప్రస్తుతం ధ్రువ్ జురెల్(19 నాటౌట్), రవీంద్ర జడేజా(1 నాటౌట్)లు ఆడుతున్నారు.సుదీర్ఘ ఫార్మాట్‌లో ఛతేశ్వర్ పూజారా అనంతరం మూడో స్థానంలో నేను సరిపోతాను అని శతకంతో చాటిన దేవ్‌దత్ పడిక్కల్(167 : 230 బంతుల్లో 15 ఫోర్లు, సిక్సర్) ఔటయ్యాడు. మొట్టమొదటి సెంచరీతో భారత జట్టు భారీ స్కోర్‌కు బాటలు వేసిన ఈ కుర్రాడు రెండో రోజు లంచ్ తర్వాత వెనుదిరిగాడు. ఓవర్ నైట్ స్కోర్ 288/2తో ఆట మొదలెట్టిన టీమిండియా.. చూస్తుండగానే రిషభ్ పంత్(39), కేఎల్ రాహుల్(82) వికెట్లు కోల్పోయింది.వెంటవెంటనే ఇద్దరూ ఔటైన వేళ.. ధ్రువ్ జురెల్(19 నాటౌట్) ఇన్నింగ్స్ నిర్మించిన పడిక్కల్.. డబుల్ సెంచరీకి 33 పరుగుల దూరంలో ఆగిపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా(4 నాటౌట్)..జురెల్ ఆచితూచి ఆడుతున్నారు. 94 ఓవర్లకు 364/5తో ఉన్న శుభ్‌మన్ గిల్ సేన 450 పస్ల్ కొట్టాలంటే ఈ ఇద్దరూ క్రీజులో నిలవాల్సిందే.



# బంగ్లాదేశ్ గొప్పగా ఆడింది..

## ఈ ఓటమి నుంచి మేము పుంజుకోవడం కష్టమే..!

సొంతగడ్డపై ప్రత్యర్థులకు వణుకు పుట్టించే ఆస్ట్రేలియా ను బంగ్లాదేశ్ అలవోకగా ఓడించింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన బంగ్లా చరిత్రాత్మక విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో ముందంజ వేసింది. స్వదేశంలో.. చిన్న జట్టు చేతిలో ఊహించని ఓటమిపై ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఏమాత్రం సంకోచించకుండా స్పందించాడు. అన్ని విభాగాల్లో తమకంటే బంగ్లాదేశ్ గొప్పగా ఆడిందని.. ఈ ఓటమి నుంచి తేరుకోవడం తమకు కష్టంగా ఉండనుందని కమిన్స్ అన్నాడు.డార్విన్ టెస్టులో తొలి రోజు నుంచి ఆధిపత్యం చెలాయించిన బంగ్లాదేశ్ చరిత్రాత్మక విజయం నమోదు చేసింది. డబ్ల్యూటీసీ పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియాపై మొట్టమొదటి టెస్టు విక్టరీతో సిరీస్‌లో ముందంజ వేసింది నజ్ముల్ హుసేన్ శాంటో సేన. ఊహించని పరాజయంపై ఆసీస్ సారథి ప్యాట్ కమిన్స్ మ్యాచ్ అనంతరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమకంటే బంగ్లాదేశ్ గొప్పగా ఆడిందని పేర్కొన్న ప్యాటీ.. అన్ని విభాగాల్లోనూ తాము విఫలమయ్యాని చెప్పాడు. 'బంగ్లాదేశ్ ఆటగాళు చాలా గొప్పగా ఆడారు. చెప్పలాంటే అన్ని విభాగాల్లోనూ మమ్మల్ని వెనక్కినెట్టారు. ఎంతో ఓపికగా, క్రమశిక్షణలో ఆడారు. ఈరోజు బంగ్లా స్పిన్నర్లు చాలా ప్రమాదకరంగా కనిపించారు. ఆ జట్టు పేసర్లు వికెట్లు తీశారు. బ్యాటర్లు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పారు. ఈ విజయానికి అర్హులు వాళ్లే. ఒకసారి వెనకబడ్డాక.. మళ్లీ పుంజుకోవడం మాకు కష్టమే' అని కమిన్స్ తెలిపాడు.తొలి ఇన్నింగ్స్‌లో హసన్ మహమూద్ ఆరు వికెట్లతో ఆసీస్ నడ్డి విరిచాడు. అనంతరం తంజిద్ హసన్ శతకంతో భారీ స్కోర్ కొట్టిన బంగ్లాదేశ్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ చెలరేగింది. బ్యాటింగ్‌లో 65 పరుగులతో రాణించిన మెహిదీ హసన్ మిరాజ్.. ఐదు వికెట్లతో కంగారూల పతనాన్ని శాసించాడు. కామెరూన్ గ్రీన్ శతకం బాదినా.. ఆస్ట్రేలియా 284కే ఆలౌటైంది. అనంతరం.. స్వల్ప లక్ష్యాన్ని ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది బంగ్లా. ఇరుజట్ల మధ్య కీలకమైన రెండో టెస్టు ఆగస్టు 22 నుంచి జరుగనుంది.

## ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ చారిత్రక విజయం..

# తొలిసారి గెలిచి సంచలనం

ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ తొలిసారి టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసి బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేసింది. 40 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్‌కు ఇది అత్యంత చిరస్మరణీయ గెలుపుగా నిలిచింది.ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌట్ కావడంతో బంగ్లాదేశ్ ముందు 57 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. నాలుగో రోజు రెండో సెషన్‌లోనే బంగ్లా ఆ లక్ష్యాన్ని ఛేదించింది. మొమినుల్ హక్ 30, షాద్మాన్ ఇస్లామ్ 25 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు. మెహదీ, హసన్ మహ్మూద్ అద్భుత ప్రదర్శన బంగ్లాదేశ్ విజయంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారు. మెహదీ హసన్ మిరాజ్ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు. మ్యాచ్‌లో బ్యాటింగ్‌లోనూ 65 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో పేసర్ హసన్ మహ్మూద్ మ్యాచ్‌లో 9 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియా పతనాన్ని శాసించాడు. అతడికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. గ్రీన్ సెంచరీ చేసినా.. ఆస్ట్రేలియా తరపున కామెరాన్ గ్రీన్ పోరాడాడు. దాదాపు ఐదు గంటల పాటు క్రీజులో నిలిచిన అతడు సొంతగడ్డపై తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. అయితే అతడి పోరాటం ఆస్ట్రేలియాను ఓటమి నుంచి కాపాడలేకపోయింది. హసన్ మహ్మూద్ బౌలింగ్‌లో గ్రీన్ బౌల్డ్ కావడంతో ఆస్ట్రేలియా చివరి ఆశలు కూడా ఆవిరయ్యాయి. బంగ్లాదేశ్‌కు అరుదైన ఘనత ఆస్ట్రేలియా గత 23 టెస్టుల్లో 18 విజయాలతో బలమైన జట్టుగా కొనసాగుతోంది. మరోవైపు విదేశీ గడ్డపై బంగ్లాదేశ్ రికార్డు అంతంతమాత్రంగానే ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపైనే 9 వికెట్ల తేడాతో ఓడించడం బంగ్లా క్రికెట్‌లో ప్రత్యేక ఘట్టంగా మారింది. ఆస్ట్రేలియాలో టెస్టు విజయం సాధించాలన్న బంగ్లాదేశ్ కల ఎట్టకేలకు నిజమైంది. ఈ చారిత్రక విజయంతో రెండు జట్ల మధ్య జరగనున్న రెండో టెస్టుపై ఆసక్తి మరింత పెరిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఓల్డ్ ఈజ్ గోల్డ్..

## మరో కవర్ సాంగ్ తో మీ ముందుకు కొరియో గ్రాఫర్ రాజు మాస్టర్.. కేపీ ఎన్టీఆర్ సూపర్ హిట్ సాంగ్ రీమేక్





"ఓల్డ్ ఈజ్ గోల్డ్" పాతవి ఎప్పుడూ అమూల్యమైనవి, ఉత్తమమైనవి.. ఈ మాటను ముఖ్యంగా పాతకాలపు మధురమైన పాటలు, అనుభవాలు, విలువలు మరియు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడానికి ఉపయోగిస్తారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అద్భుతమైన పాటల్లో నటించారు. వాటిలో కొన్ని పేరెన్నికగన్నవి. ఆయన నటించిన చిత్రం నుంచి ఒక గొప్ప ఊర మాస్ సాంగ్ ఒకటి రీమిక్ చేస్తూ కవర్ సాంగ్ షూటింగ్ పూర్తి చేశారు ప్రముఖ సినీ బుల్లితెర కొరియోగ్రాఫర్ కోనేటి రాజు మాస్టర్. షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీతో కలిసి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ కవర్ సాంగ్ మంచి పేరు తెస్తుందని పాతతరం పాటను కొత్తగా చిత్రీకరించి అందమైన లోకేషన్లలో స్టూడియోలో షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు కొనేటి రాజు మాస్టర్ తెలిపారు. తను నృత్య దర్శకత్వం వహిస్తుండగా డీఓపి శ్రావణ్ వ్యవహరించారు. ఈ పాటకు సీనియర్ జర్నలిస్టు కేపీ, నటించగా ఆయనకు తోడుగా నూతన వర్ధమాన నటి మిన్ను మొదటి సారి నటించారు. మేకప్ ప్రణతి, మౌనిక. శంషాబాద్ సమీపంలోని శ్రావణ్ స్టూడియోస్ లో నిర్మించిన ఈ ఓల్డ్ ఈజ్ గోల్డ్ పాట వచ్చేవారం విడుదల చేస్తున్నట్లు కొన్నిటి రాజు మాస్టర్ మీడియాకు తెలిపారు. ఇప్పటికే అనేక పాటలు రీమిక్స్ చేయడం జరిగిందని వాటిని ప్రేక్షకులకు విడుదల చేసిన అనంతరం ఎంతో మంచి రెస్పాన్స్ వచ్చిందని తిరిగి మళ్లీ ఈ పాటను తన కాంబినేషన్లో జర్నలిస్ట్ కేపీ చేయడం శేషమని రాజు మాస్టర్ తెలిపారు.





# ఆ హీరోని గట్టిగా కౌగిలించుకున్నా..



తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి మీనా. ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. విక్టరీ వెంకటేష్‌తో తన కెరీర్ ప్రయాణం, చంటి సినిమాలోని మరచిపోలేని జ్ఞాపకాలు, అలాగే దృశ్యం 2 సీక్వెల్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. వెంకటేష్‌తో కలిసి చేసిన ప్రతీ సినిమా విజయవంతమైందని, వారి కాంబినేషన్ ఎల్లప్పుడూ ప్రేక్షకుల మన్ననలు పొందిందని తెలిపారు మీనా. వెంకటేష్ తన అభిమాన వ్యక్తులలో, నటులలో ఒకరని మీనా తెలిపారు. చంటి సినిమా సమయంలో వెంకటేష్ అప్పటికే ఒక సూపర్ స్టార్ కాగా, తాను అప్పుడే పరిశ్రమకు వచ్చిన కొత్త నటిని అని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తాను చాలా ఇంట్రావర్ట్ అని, మాట్లాడటానికి భయపడేదాన్నని, పెద్ద నటులు, దర్శకులు ఉన్నారనే భయంతో తన అభిప్రాయాలను వ్యక్తపరచడానికి సందేహించేదాన్నని చెప్పారు.కాలక్రమేణా, అనేక సినిమాలు చేసిన తర్వాత, వెంకటేష్‌తో ఆమెకు ఒక సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడిందని, అది ఇప్పుడు ఒక బలమైన స్నేహంగా మారిందని వివరించారు. ఈ ప్రయాణం వెంకటేష్ తన ఎదుగుదలను, టీనేజ్ నుంచి పెళ్లి, తల్లిగా మారడం వంటి ప్రతి దశను చూశారని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి అనుబంధం ఉన్న వ్యక్తితో, స్నేహితుడితో పనిచేయడం వల్ల పని వాతావరణం మరింత ఆనందంగా, హ్యాపీగా ఉంటుందని మీనా అన్నారు. "దృశ్యం 1", "దృశ్యం 2" వంటి సినిమాలలో వెంకటేష్‌తో మళ్లీ పనిచేయడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆమె తెలిపారు."చంటి" సినిమాలోని ఒక భావోద్వేగ సన్నివేశం "పావురానికి పంజరానికి" పాట తర్వాత, వెంకటేష్‌ను కౌగిలించుకునే క్లైమాక్స్ సన్నివేశం గురించి మీనా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ సన్నివేశం సినిమాలో చాలా కీలకమైందని, దానిని సమర్థవంతంగా చేయాలని తీవ్ర ఒత్తిడికి గురయ్యానని చెప్పారు. దాంతో వెంకీని గట్టిగా కౌగిలించుకున్నా.. ఆ సమయంలో తాను చాలా భయపడ్డానని, నెర్వస్‌గా ఉన్నానని, ప్రేక్షకులకు అది కరెక్ట్ గా వెళ్లాలని కోరుకున్నా అని తెలిపారు. ఆ సీన్ చేస్తున్నప్పుడు తాను మరీ ఓవర్‌గా నటించానా, ఆయన ఏమనుకుంటారు అని ఆందోళన చెందానన్నారు. అయితే, నటిగా తన ప్రయాణంలో అది ఒక పాఠం నేర్పిందని, ఒక పాత్రకు అవసరమైనంత ఉద్రేకంగా లేదా వైల్డ్‌గా నటించడం తప్పుకాదని తర్వాత అర్థమైందని మీనా వివరించారు. బాగా నటించాలనే ఆలోచన మాత్రమే ఉండాలి తప్ప, ఇతరులు ఏమనుకుంటారోనని భయపడకూడదని అప్పుడు గ్రహించానన్నారు.





## ఫ్యామిలీ సినిమాలకు ప్రేక్షకులు మళ్లీ లైఫ్ ఇచ్చారు

తమిళ అగ్ర కథానాయకుడు సూర్య నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ ‌& సన్స్'. ప్రతిభ గల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటించారు. రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ కీలక పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.

సహజమైన హాస్యం, సున్నితమైన భావోద్వేగాలతో హృదయాన్ని హత్తుకునే కుటుంబ కథా చిత్రంగా ఆగస్టు 14, 2026న థియేటర్లలో అడుగుపెట్టిన 'విశ్వనాథ్ & సన్స్' సినిమాకి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రధాన తారాగణం అద్భుతమైన నటన, వెంకీ అట్లూరి రచనలోని బలం, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్ని అంశాలు చక్కగా కుదిరి 'విశ్వనాథ్ & సన్స్'ను గొప్ప చిత్రంగా మలిచాయి. అందుకే ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తూ, వసూళ్ళ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం, హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ లో సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకోవడంతో పాటు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం విశేషం.హీరో సూర్య మాట్లాడుతూ.. "మీరు చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు చెప్పడానికి మాటలు కూడా సరిపోవడం లేదు. త్రివిక్రమ్ గారు ఈ వేడుకకు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆయన రాకతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. త్రివిక్రమ్ గారి ఆశీస్సులు,

## నాన్నలానే నన్ను కూడా ఆశీర్వదించండి



తెలుగు ఆడియెన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన నటుడు శ్రీహరి. స్టంట్ మాస్టర్‌గా కెరీర్ మొదలు పెట్టిన ఆయన ఆ తర్వాత నటుడిగా అంచెలంచెలుగా ఎదిగారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా, నిర్మాతగా సత్తా చాటారు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. కెరీర్ ప్రారంభంలో ఎక్కువగా విలన్ పాత్రలతోనే ఫేమస్ అయిన శ్రీహరి ఆ తర్వాత హీరోగానూ సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా పవర్ ఫుల్ పోలీస్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. హీరోగా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు శ్రీహరి. ఆయన మరణం తెలుగు ప్రేక్షకులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. నేడు ఆగస్ట్ 15 శనివారం శ్రీహరి జయంతి. ప్రతీ ఏడాదిలాగానే ఆయన జయంతిని బాచుపల్లిలోని మండపం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఇదే ప్రాంతంలోనే శ్రీహరి కుమార్తె అక్షర స్మారక ప్రాంతం కూడా ఉంటుంది. శ్రీహరి జయంతి నిర్వహణ కార్యక్రమంలో శాంతి శ్రీహరి, హీరో మేఘాంశ్ శ్రీహరి, శశాంక్ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు నాన్నగారి 62వ బర్త్ డే. ఆయన జయంతిని నిర్వహించాం. ఈ మండపంలోనే చెల్లి అక్షరకు చెందిన స్మారకం కూడా పక్కనే ఉంటుంది. నాన్నగారి జయంతి సందర్భంగా నేను నటించిన ఆస్మాన్ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. నాన్నగారికి అందరూ ఆశీర్వదించినట్లే నన్ను కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. అందరికీ విష్ యు హ్యాపీ ఇండిపెండెన్స్ డే" అన్నారు.శాంతి శ్రీహరి మాట్లాడుతూ "ఈరోజు బావ(శ్రీహరి) 62వ పుట్టినరోజు. ఆయన ఈరోజు మన మధ్య లేకపోయినా ఎప్పటికీ మన హృదయంలోనే ఉంటాడు. అలాగే అందరికీ సాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అన్నారు.

## ఆ సినిమా ఫ్లాప్‌తో నా ఆలోచన పూర్తిగా మారిపోయింది



ఒక సినిమా ఫ్లాప్ అయినప్పుడు అది దర్శకుల ఆలోచనలను, సినిమా తీసే విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ ఓ ఇంట్రెస్టింగ్ సినిమా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఆ సినిమాను అనౌన్స్ చేశారు ఆర్జీవీ. ఇక ఆర్జీవీ చేసే వ్యాఖ్యలు సంచలనంగా మారుతుంటాయి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆర్జీవీ మాట్లాడుతూ.. ముఖ్యంగా, ఒక ఫెయిల్యూర్ తర్వాత తన దృక్పథం ఎలా మారిపోయిందో ఆయన ఆసక్తికరంగా వివరించారు. సినిమా విజయం కేవలం స్టార్ కాంబినేషన్లపైనే ఆధారపడదనే వాస్తవాన్ని ఆయన వివరించారు.ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ ఒక ఆసక్తికరమైన ఉదాహరణను ప్రస్తావించారు. "బాహుబలి" సినిమా నిర్మాణ సమయంలో శివగామి పాత్ర కోసం మొదట శ్రీదేవికి ఆఫర్ వచ్చిందని దర్శకుడు రాజమౌళి వెల్లడించారు. అయితే, ఒక పెద్ద స్టార్ ను తీసుకురావడం వలన అయ్యే ఖర్చులు, ఇతర అంశాల కారణంగా శ్రీదేవిని కాకుండా రమ్యకృష్ణను ఎంచుకోవలసి వచ్చిందని రాజమౌళి పేర్కొన్నారు. చివరకు, రమ్యకృష్ణ ఆ పాత్రకు ప్రాణం పోసి, ఆ పాత్ర కోసమే ఆమె పుట్టారన్నంత అద్భుతంగా నటించారని ఆర్జీవీ గుర్తుచేశారు.సరైన పాత్రకు సరైన నటుడిని ఎంచుకోవడం చాలా ముఖ్యమని వివరించారు. ఒక సినిమా ఫ్లాప్ తర్వాత తాను నేర్చుకున్న ముఖ్యమైన పాఠాలలో ఇది ఒకటని ఆయన చెప్పుకొచ్చారు. ఇది దర్శకులు, నిర్మాతలు తమ నిర్ణయాలను మరింత వివేకంతో తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. ఆర్జీవీ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## అవెంజర్స్: డూమ్స్‌డే.. దుమ్మురేపుతున్న న్యూ ప్రోమో..!

మార్వెల్ స్టూడియోస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేక ప్రోమోను మార్వెల్ స్టూడియోస్ విడుదల చేసింది. ఐ23: ది అల్టిమేట్ డిస్నీ ఫ్యాన్ ఈవెంట్‌లో ఈ ప్రోమోను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మార్వెల్ స్టూడియోస్ అధ్యక్షుడు కెవిన్ ఫైజీతో పాటు ఆస్కార్ అవార్డు విజేత రాబర్ట్ డౌనీ జూనియర్, క్రిస్ ఎవాన్స్, హేలీ అట్వెల్ వేదికపై ఈ ప్రత్యేక ప్రోమోను ఆవిష్కరించారు. ఈ ప్రోమోలో రాబర్ట్ డౌనీ జూనియర్ విక్టర్ వాన్ డూమ్/డాక్టర్ డూమ్ పాత్రలో కనిపించారు. ఇప్పటివరకు ఐరన్ మ్యాన్‌గా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన రాబర్ట్ డౌనీ జూనియర్, ఇప్పుడు వీజఖలో అత్యంత శక్తివంతమైన విలన్‌గా కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది.ప్రోమోలో సూ స్టార్మ్ పాత్రలో నటిస్తున్న వెనెస్సా కిర్బీ, డాక్టర్ డూమ్ విలన్‌గా మారే కథకు సంబంధించిన కీలక అంశాలను పరిచయం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలాగే డాక్టర్ డూమ్, థోర్ మధ్య భారీ పోరాటానికి సంబంధించిన సంకేతాలు కూడా ప్రోమోలో చూపించారు. 'అవెంజర్స్: డూమ్స్‌డే' చిత్రానికి ఆంథోనీ రస్సో, జో రస్సో దర్శకత్వం వహిస్తున్నారు. కెవిన్ ఫైజీ, లూయిస్ డి'ఎస్పోసిటో, జోనాథన్ ష్వార్జ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613